


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
శనివారం | 20 డిసెంబర్ 2025
పేజీలు 8


# జిల్లా కేంద్రంపై గర్జించిన ప్రజాలోకం

## ప్రజా గర్జన సూపర్ సక్సెస్

### కదం తొక్కిన అన్ని వర్గాల ప్రజలు

- గొంతెత్తి తమ హక్కును అడిగిన జేఏసీ నేతలు,,
- భారీ ర్యాలీతో తమ ఆకాంక్షలను
- ప్రభుత్వానికి విన్నవించుకున్న వైనం
- జేఏసీ పిలుపుమేరకు ప్రజా గర్జన కు తరలిన రాజంపేట రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలు

**రాజంపేట, మేజర్ న్యూస్:** ఇన్నాళ్లు నిశ్శబ్దంగా దీక్షలు వినతులతో కొనసాగుతున్న రాజంపేట జిల్లా కేంద్రం అంశం శుక్రవారం నాడు ప్రజా గర్జనతో ప్రభుత్వానికి తమ ఆకాంక్షలను, డిమాండ్లను గట్టిగా వినిపించేలా జిల్లా కేంద్ర సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా గర్జనకు వచ్చిన స్పందన చూస్తే రాజంపేట జిల్లా కేంద్రం అంశం ప్రజలలో ఎంతగా నాటుకొని ఉందో స్పష్టంగా అర్థమయ్యేలా ప్రజాగర్జన కార్యక్రమం సూపర్ సక్సెస్ అయింది. అన్ని వర్గాల ప్రజలతోపాటు అన్ని రాజకీయ పార్టీలు జేఏసీ ఆధ్వర్యంలో ముందుకు వచ్చి నిలవడంతో అటు విద్యార్థులకు ఇటు యువజన లోకంతో పాటు చిన్నా పెద్ద మిగతా 2లో








# రాజంపేట జిల్లా కోసం జేఏసీ ప్రజా గర్జన

**-కార్యక్రమంలో పాల్గొన్న యల్లటూరు, చమర్తి, అతికారి**

**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేటను ప్రకటించాలని జాయింట్ యాక్షన్ కమిటీ అధ్వర్యంలో ప్రజా గర్జన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా జనసేన పార్టీ పార్లమెంటు ఇంచార్జి యల్లటూరు శ్రీనివాస రాజు, రాజంపేట అసెంబ్లీ ఇంచార్జి చామర్తి జగన్ మోహన్ రాజు, అతికారి కృష్ణాలు పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి రాజంపేట మరియు రైల్వే కోడూరు నియోజకవర్గాలన్ని ప్రజల్లో విద్యార్థులు మహిళలు ప్రత్యర్థన వేలాల సంఖ్యలో పాల్గొని రాజంపేట జిల్లా కేంద్రం కావాలని ప్రత్యేక నినాదాలు చేస్తూ అన్ని అర్హతలు కలిగిన రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని కోరారు ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీ రాజంపేట ఆర్టీసీ బస్టాండ్ నుండి పాద బస్టాండ్ మీదుగా రాజంపేట కార్యాలయం వరకు విజయవంతంగా మిగతా 2లో

# విద్యార్థినుల భద్రతే లక్ష్యం

-జిల్లావ్యాప్తంగా 'శక్తి' బృందాల అవగాహన సదస్సులు
-పోక్సో చట్టం, బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన
-ఆపదలో ఆదుకునే 'శక్తి యాప్', 'డయల్ 112'పై ప్రత్యేక అవగాహన.
-జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాలతో ముమ్మరంగా సాగుతున్న అవగాహన కార్యక్రమాలు

2లో







## ఫోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరులోని చిట్వేల్ రహదారిలో ఉన్న జడ్పీ జిహెచ్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పట్టణ సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రాజంపేట సబ్ డివిజన్ శక్తి టీం విద్యార్థులకు పోక్సో చట్టం, లైంగిక వేధింపులు, గుడ్ టచ్-బ్యాడ్ టచ్, బాల్య వివాహాలపై అవగాహనను కల్పించారు. ప్రతి ఒక్క విద్యార్థి అత్యవసర పరిస్థితులలో ధైర్యంగా ముందుకు సాగి, 112 నెంబర్ను గుర్తు చేసుకుని ఆ నెబర్కు డయల్ చేసి రక్షణ పొందేందుకు ముందుకు సాగాలని సిఐ చంద్రశేఖర్ తెలిపారు. ఎవరైనా విద్యార్థులు ఈ నెంబర్ను వినియోగించుకోవాలని,అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు తక్షణ సహాయం కోసం డయల్ 112, శక్తి యాప్ గురించి కూడా వివరించారు. సీఐ చంద్రశేఖర్ చట్టంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట జిల్లా కోసం జేఏసీ ప్రజా గర్జన

**(మొదటి పేజీ తరువాయి)** కొనసాగింది అనంతరం మద్దతుదారులు మాట్లాడుతూ రాజంపేట జిల్లా కేంద్రం కోసం వేలాదిగా తరలివచ్చిన ప్రజలకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ రాజంపేట రైల్వే కోడూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలు నాయకులు విద్యార్థులు ప్రజాసంఘాల విద్యార్థి సంఘాలు అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొనడం చాలా సంతోషకరమన్నారు రాజంపేట జిల్లా కేంద్రం కావడానికి తన వంతుగా మద్దతు ప్రకటిస్తున్నారని తెలిపారు ఈ సందర్భంగా రాజంపేట ఆర్డీవో వినతిపత్రం సమర్పించారు.





## విద్యార్థినుల భద్రతే లక్ష్యం

**రాయచోటి,మేజర్ న్యూస్** అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు, మహిళలు మరియు విద్యార్థినుల రక్షణే ధ్యేయంగా జిల్లావ్యాప్తంగా పోలీసు అధికారులు, 'శక్తి' బృందాలు విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహించాయి.నేటి సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లు, వేధింపులను అరికట్టడమే లక్ష్యంగా పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందరరేగా పోలీసు అధికారులు అవగాహన కల్పించారు.బాలలపై జరిగే లైంగిక వేధింపుల నిరోధక చట్టం పట్ల విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించి, భయం వీడి ఫిర్యాదు చేసేలా చైతన్య పరిచారు.చిన్న వయసు నుండే చిన్నారులు తమ రక్షణపట్ల అప్రమత్తంగా ఉండేలా 'స్పర్శ'లోని తేడాలను వివరించారు.బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, అటువంటి ప్రయత్నాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఆకతాయిల వేధింపులకు గురైనప్పుడు మౌనంగా ఉండకుండా చట్టం అండ తీసుకోవాలని భరోసా ఇచ్చారు. **అత్యవసర సహాయం కోసం:** ఆపదలో ఉన్న మహిళలు మరియు విద్యార్థినులు తక్షణ సహాయం పొందడానికి 'డయల్ 112' నంబర్ను మరియు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన 'శక్తి యాప్' ను ఎలా ఉపయోగించాలో ఈ సందరరేగా ప్రాక్టికల్ గైడెన్స్ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ తమ మొబైల్ ఫోన్లలో శక్తి యాప్ను ఇన్స్టాల్ చేసుకోవాలని పోలీసులు కోరారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలకు, విద్యార్థులకు రక్షణ కల్పించడంలో అన్నమయ్య జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని అధికారులు స్పష్టం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువులో రెండు బైకులు ఢీకొని ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డ సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. ఎస్సై నరసింహుడు కథనం మేరకు.. పీటీఎం మండలం, మద్దయ్యగారిపల్లికి చెందిన ఆటో డ్రైవర్ ఖాసీం(38) తన కుమార్తె పత్రికలు పంచడానికి మదనపల్లెకు వెళ్లాడు. అక్కడి నుంచి ములకలచెరువు వచ్చాడు. తిరిగి పీటీఎం బయలుదేరగా.. ఖాసీమ్ బైకు టెంపోను ఓవర్ టేక్ చేయబోయి బి. కొత్తకోట మండలం, బచ్చిరెడ్డిగారిపల్లికి చెందిన రైతు నారాయణస్వామి(55) బైకును ములకలచెరువు మండలంలోని పీటీఎం రోడ్డు, నాయునిచెరువుపల్లి వద్ద ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ఖాసీం అక్కడికక్కడే మృతి చెందాడు. నారాయణస్వామి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన నారాయణస్వామిని మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. ములకలచెరువు ఎస్సై నరసింహుడు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నాడు.

## జిల్లా కేంద్రంపై గర్జించిన ప్రజాలోకం



**(మొదటి పేజీ తరువాయి)**తేడా లేకుండా అందరూ ప్రజా గర్జనలో పాల్గొనడంతో రాజంపేట జనసముద్రమై ప్రజా ఆకాంక్షలను వెలుగెత్తి చాటారు.రాజంపేట జిల్లా సాధన సమితి ఇచ్చినటువంటి పిలుపుమేరకు ప్రజా గర్జనకు భారీ ఎత్తున శుక్రవారం నియోజకవర్గంలోని రాజకీయాలక తీతంగా ప్రజలు విద్యార్థులు, యాజమాన్యాలు భారీ ఎత్తున మహిళలు సచ్చందంగా రాజంపేట చరిత్రలో భారీ ఎత్తున ప్రజల నుంచి జిల్లా కేంద్రం కావాలని స్వతంత్రంగా రోడ్లమీదకి రావడం రాజంపేట చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడ్డటువంటి దినం అని జేఏసీ నాయకులు అన్నారు. అలాగే ఏ ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా, బిర్యానీ ప్యాకెట్, మద్యం, డబ్బులకు, ఆశించకుండా సొంతంగా ప్రజలు భాగస్వామ్యమై రాజంపేట ను జిల్లా కేంద్రం చేయాలని జేఏసీ వాళ్ళు ఇచ్చినటువంటి పిలుపుమేరకు పాత బస్టాండ్ ఆవరణలో గత ప్రతిపక్షనేతగా రాజంపేటకు అభ్యర్థి ప్రచారంలో భాగంగా ఎక్కడి నుంచైతే జిల్లా కేంద్రం చేస్తానని హామీ ఇచ్చారో ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అక్కడి నుంచే రాజంపేట ప్రజల యొక్క ఆకాంక్ష వినిపించడానికి భారీ ఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి జేఏసీకి సంఘీభావంగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టడం జరిగింది.

### రాజంపేట ప్రజల ఆకాంక్షల కోసం పనిచేస్తాం

**-చమర్తి జగన్ మోహన్ రాజు**

రాజంపేట ప్రజల ఆకాంక్షల కోసం జిల్లా కేంద్రం సాధించేవరకు నిత్యం ప్రజల్లో ఉంటూ పోరాటం సాగిస్తామని, గత ప్రభుత్వం రాజంపేట గొంతుకోసిందని, ప్రస్తుత ప్రభుత్వం రాజంపేట జిల్లా కేంద్రం చేస్తామని ఎన్నికల హామీ ఇచ్చారని, మదనపల్లి కు ఎటువంటి హామీ ఇచ్చి మాట నిలబెట్టుకున్నారో రాజంపేట విషయంలో కూడా మాట నిలబెట్టుకుంటే కూటమి ప్రభుత్వానికి రాజంపేట ప్రజలు పట్టం కడతారని ఆయన తెలియజేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా ప్రజల యొక్క మనోభావాలను గౌరవించే నాయకునిగా రాజంపేట జిల్లా కేంద్రం కోసం తన పూర్తి సహకారంతోపాటు ఎల్లవేళలా జేఏసీ తరఫున జరిగే ప్రతి కార్యక్రమానికి అండగా ఉంటానని ఆయన తెలియజేశారు.

### జిల్లా కేంద్రం మా హక్కు వెనక్కి తగ్గేది లే,,

రాజంపేట జిల్లా కేంద్రం మా హక్కు అని, న్యాయంగా ఎట్టి పరిస్థితుల్లోనూ రాజంపేట జిల్లా కేంద్రం చేయాల్సిందే అని, అందుకు ఎంత దూరమైనా వెళ్తామని రాజంపేట జనసేన నాయకులు యల్లటూరి శ్రీనివాస్ రాజు తెలియజేశారు. శుక్రవారం జరిగిన ప్రజా గర్జనలో ఆయన పాల్గొంటూ భారీ ఎత్తున తమ ప్రజల తరఫున గళం వినిపించారు. కూటమి ప్రభుత్వ పెద్దలు రాజంపేటకు న్యాయం చేయాలని, గత ప్రభుత్వం చేసిన తప్పును సరిదిద్దాలని, రాజంపేట కోసం ఎల్లవేళలా జేఏసీ తరఫున జరిగే కార్యక్రమాలకు అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు.

### మంచి నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నాం

**-బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్**

కూటమి ప్రభుత్వం తరఫున రాజంపేటకు మంచి నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నామని, ఇక్కడి ప్రజల మనోభావాలు ప్రభుత్వం అర్థం చేసుకోవాలని, ప్రజా గర్జనకు ఇంత పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా ప్రజలు హాజరయ్యారంటే రాజంపేట జిల్లా కేంద్రం అంశం ప్రజల్లో ఎంత బలంగా ఉందో అర్థం చేసుకోవాలని, రాజంపేట ప్రాంత ప్రజల భవిష్యత్తు కోసం బిజెపి తరఫున తప్పనిసరిగా ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకునేలా చర్యలు తీసుకుంటామని, అలాగే జేఏసీ చేపట్టే ఎటువంటి కార్యక్రమాలకైనా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన తెలియజేశారు.

### ప్రాంతం ముఖ్యం, ప్రజలు ముఖ్యం : అతికారి కృష్ణ

తమకు తమకు ప్రాంతం, తమ ప్రజలే ముఖ్యమని, ప్రజల భవిష్యత్తు కోసం ప్రాంత అభివృద్ధి కోసం రాజంపేట జిల్లా కేంద్రం కావడం తమకు చాలా ముఖ్యమని, గత పాలకులు చేసిన మోసానికి ఇప్పటికే ఇక్కడి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, కావున కూటమి ప్రభుత్వ పెద్దలు ఇక్కడి ప్రజల మనోభావాలను అర్థం చేసుకొని జిల్లా కేంద్రంగా ప్రకటించి ప్రజాభిప్రాయాన్ని గౌరవించాలనీ జనసేన నాయకులు



అతికారి కృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు పూల భాస్కర్, శ్రీశైలం బోర్డు చైర్మన్ పోతుకుంట రమేష్ నాయుడ, జేఏసీ సభ్యులు అబ్బురి ప్రభాకర్ నాయుడు, చిట్వేలే రవికుమార్, లక్ష్మీనారాయణ, ఎస్వి రమణ, రాజశేఖర్ నాయక్, డి.ఎస్.రావు, నీలి ఈశ్వరయ్య, చల్లా సుధాకర్, సుబ్బ నరసయ్య తదితర రాజకీయ పక్షాలు భాగస్వామ్యంతో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యం నేను సైతం అంటూ జిల్లా కేంద్రం కోసం ప్రజాగర్జనలో భాగస్వామై రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చమని ఉయ్ వాంట్ జస్టిస్ అంటూ, రాజంపేటలో జిల్లా కేంద్రం ప్రకటించాలని డిమాండ్ చేస్తూ రాజంపేట హెూరెత్తింది.



# రాజంపేట ప్రజా గర్జనకు 80 వాహనాలతో వెళ్లిన తెలుగు తమ్ముళ్లు



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** డిసెంబర్ 19 శుక్రవారం ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి క్లాస్ వన్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్ వి రమణ. ఒంటిమిట్ట టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మలకుంట్ల ఈశ్వరయ్య ఒంటిమిట్ట టిడిపి కో కన్వీనర్ కట్ట సుబ్బరాయుడుల ఆధ్వర్యంలో రాజంపేటలో జరిగిన ప్రజా గర్జనకు ఏనబ్బాయి వాహనాలతో భారీ జనాలతో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నరవక్కటి పల్లి మాజీ ఎంపిటిసి నరసింహ. పెన్న పేరూరు పేరూరు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు కదిరి చంద్రపాల్. పెన్న పేరూరు సర్పంచ్ బి లక్ష్మీ నరసయ్య. గజ్జల శ్రీనివాసులురెడ్డి. కత్తి చంద్ర. రోశయ్య. మైనార్టీ అధ్యక్షులు గఫూర్ ఖాన్. నరవక్కటి పల్లి టిడిపి సీనియర్ నాయకుడు మినుకు రవిశంకర్. నరకట్టుపల్లి టిడిపి సీనియర్ నాయకుడు పెద్ద సుబ్బయ్య. క ృష?య్య. ప్రసాద్. పెన్న పేరూరు తెలుగుదేశం పార్టీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జాతీయ వినియోగదారుల దినోత్సవ వారోత్సవాలు



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి ఎన్ వెంకటరమణ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందరరేగా ఎంఈఓ మాట్లాడుతూ జాతీయ వినియోగదారుల దినోత్సవ వారోత్సవాలు ఈ నెల18 నుంచి 24వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.వారోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు జరుగుతాయని తెలిపారు.ఇందులో భాగంగా శుక్రవారం జరిగిన మండలస్థాయిలో జరిగిన పోటీలలో ఆర్.అంజలి,ఎం.రోహిత్,ఈ.ప్రణిత 10వ తరగతి, జడ్పీ హైస్కూల్,ఎన్. శృతి,9 వ తరగతి, ఈ.శైలు 8 తరగతి, ఏపీఎంస్ ములకలచెరువు,కె చరణ్ తేజ్ 9వ తరగతి దేవలచెరువు గెలుపొందారు.వారిలో మొదటి స్థానంలో వచ్చిన విద్యార్థులు రాయచోటిలో జరిగే జిల్లా స్థాయిలో పోటీలో పాల్గొంటారని ఎంఈఓ వెంకటరమణ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు క ృషా?రెడ్డి,ఉపాధ్యాయులు రామాంజులు, కల్పన, శ్రీ హరి తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా క్రిస్టియన్ మైనార్టీ విభాగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యం

## - క్రిస్టియన్ మైనార్టీ విభాగం జిల్లా కార్యదర్శి మయూర్ రెడ్డి స్పష్టం



మదనపల్లె,మేజర్ న్యూస్ : క్రిస్టియన్ మైనార్టీ విభాగాన్ని బలోపేతం చేయడమే తన లక్ష్యమని వైఎస్ఆర్సిపి అన్నమయ్య జిల్లా క్రిస్టియన్ మైనార్టీ విభాగం కార్యదర్శి మయూర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందరరేగా శుక్రవారం అయన మాట్లాడుతూ క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమానికి నాడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రస్తుతం ఆయన కుమారుడు వైసిపీ అధినేత ప్రాధాన్యతనిస్తు న్నారన్నారు. 2019 నుండి 2024 వరకు ఏపీ ముఖ్యమంత్రిగా వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి అద్వితీయమైన పాలన అందించారని,నవరత్నాలు సంక్షేమ పథకాలతో అన్నివర్గాల ప్రజలకు మేలు చేశారని కొనియాడారు.వైసీపీ శ్రేణులకు త్వరలోనే రెండు పండుగలు వస్తున్నాయని అందులో ఒకటి ఈనెల 21న జనహ ృదయనేత జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు కాగా,రెండవది ఈనెల 25వ తేదీ క్రిస్మస్ పండుగ అన్నారు. మదనపల్లి వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ తరపున పార్టీ శ్రేణులందరికీ మాజీ సీఎం జగనన్నకు ముందస్తు జన్మదిన మరియు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. అదేవిధంగా నిస్సార్ అహమద్ సారథ్యంలో నియోజకవర్గంలో క్రిస్టియన్ మైనార్టీ విభాగాన్ని బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# సాంఘిక శాస్త్ర బోధనలో డిజిటల్ ప్రయోగాల వినియోగంపై శిక్షణ

## -జాతీయస్థాయి శిక్షణలో పాల్గొన్న డైట్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఢిల్లీలోని ఎన్సీఈఆర్టీలో సాంఘిక శాస్త్ర బోధనలో అమలు పరుస్తున్న డిజిటల్ ప్రయోగాలు (వర్చువల్ ల్యాబ్స్) పై నిర్వహించిన శిక్షణలో డైట్ ఇన్చార్జ్ ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈనెల 18, 19 తేదీలలో రెండు రోజులపాటు నిర్వహించిన ఈ జాతీయ స్థాయి శిక్షణకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి మాస్టర్ ట్రైనర్లు హాజరయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డైట్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి ప్రసంగించారు. సాంఘిక శాస్త్ర బోధనలో డిజిటల్ ప్రయోగాల అమలు వల్ల పాఠ్యపుస్తకాలలోని కఠినమైన భావనలను విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. అలాగే బోధన అభ్యాస ప్రక్రియ మరింత ఆసక్తికరంగా మారుతుందని అన్నారు. వర్చువల్ ల్యాబ్స్, యానిమేషన్లు, ఇంటరాక్టివ్ మ్యాప్స్, సిమ్యులేషన్ల ద్వారా భూగోళశాస్త్రం, చరిత్ర, పౌరశాస్త్రం, ఆర్థికశాస్త్రం వంటి అంశాలను విద్యార్థులు అనుభవాత్మకంగా నేర్చుకునే అవకాశం లభిస్తుందని ఆయన వివరించారు. ఈ విధమైన డిజిటల్ బోధన పద్ధతులు విద్యార్థుల్లో విమర్శాత్మక ఆలోచనా నైపుణ్యాలను పెంపొందిస్తాయ న్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ అమరేంద్ర పి బెహరా, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ బింజా, వివిధ రాష్ట్రాల ఎస్సీఈఆర్టీ లెక్చరర్లు, డైట్ లెక్చరర్లు పాల్గొన్నారు.







# విద్యార్థులు వివిధ రకాలుగా జిల్లా కోసం నిరసన





**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో రాజంపేట జిల్లా సాధన కోసం విద్యార్థిని విద్యార్థులు పిల్లలతో సహా కలిసి మానవహారంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ముందుకు నడిచారు.రాజంపేట సాధన ఉద్యమానికి వినూత్నంగా మద్దతు తెలిపిన విద్యార్థులు తో పాటు అరవ శ్రీధర్ పాల్గొని నిరసన తెలిపారు. స్థానిక పట్టణంలో జేఏసీ ఆధ్వర్యంలో రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలన్న డిమాండ్‌తో కొనసాగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యార్థులు వినూత్నంగా తమ మద్దతు తెలిపారు. ఈ సందరరేగా పిల్లలు మానవహారంగా నిలబడి నిరసనకు సంఘీభావం ప్రకటించారు.మగ పిల్లలు పిరమిడ్ ఆకారంలో నిలబడి జాతీయ జెండాను పట్టుకొని దేశభక్తిని చాటారు. సంగీతమ్,అనంతరం క ృష?దేవరాయల విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇందులో వెంకటేశ్వర స్వామి, అమ్మవార్ల వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నిరసనలో తమ వంతు మద్దతు తెలుపుతూ ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ పిల్లలతో కలిసి మానవహారంగా ముందుకు నడిచారు. ప్రజా ఉద్యమం లో పిల్లల భాగస్వామ్యం ఎంతో ప్రాధాన్యత కలిగినదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.పిల్లల ద్వారా వినూత్నంగా వ్యక్తమైన ఈ నిరసన ఉద్యమానికి మరింత బలాన్ని చేకూర్చిందని జేఏసీ నాయకులు అభిప్రాయపడ్డారు. రాజంపేట జిల్లా సాధించేవరకు వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సాయి డిగ్రీ కాలేజ్, ఎస్వి జూనియర్ కాలేజ్, షిరిడి జూనియర్ కాలేజ్, విక్టరీ హై స్కూల్, సిల్వర్ బెల్స్ హై స్కూల్, విజనం హై స్కూల్, రాయలసీమ హై స్కూల్, ఆదర్శ హై స్కూల్, శాంతినికేతన్ హై స్కూల్, డాలిన్ హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.అలాగే ఓబులవారిపల్లి మండలంలోని మక్కా హై స్కూల్, శ్రీవాణి హై స్కూల్, రిషి స్కూల్, చిట్వేల్ మండలంలోని పద్మావతి హై స్కూల్, సాయి విద్యానికేతన్ హై స్కూల్, సాయి వికాస్ హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాలల మేనేజ్‌మెంట్ సభ్యులు, హెడ్‌మాస్టర్లు, ఉపాధ్యాయులు కూడాపాల్గొని విద్యార్థులకు అండగా నిలిచి రాజంపేట జిల్లా సాధన కోసం జరుగుతున్న ఉద్యమానికి తమ సంపూర్ణమద్దతును ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, కూటమి నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా అష్ఫాఖుల్లా ఖాన్ 98వ వర్ధంతి

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** భరతమాత ముద్దుబిడ్డ,భారత స్వాతంత్ర సంగ్రామంలో మొట్టమొదటిసారిగా ఉరికంబమెక్కిన వీరుడు అష్ఫాఖుల్లా ఖాన్ 98వ వర్ధంతిని బి.కొత్తకోట పట్టణంలో ఘనంగా నిర్వహించారు."అల్ఎ హసాన్" అసోసియేషన్ ఆధ్వర్యంలో శు క్రవారం స్థానిక జ్యోతి చౌక్ నందు అష్ఫాఖుల్లా ఖాన్,రాజేంద్ర లాహిరి,రాంప్రసాద్ బిస్మిల్,రోషన్ సింగ్ తదితరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందరరేగా సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.అసోసియేషన్ నాయకులు ఎల్.హసేన్ ఖాన్,సిపిఐ నాయకులు ఎస్.బషీర్ ఖాన్,ఎస్.మనోహర్ రెడ్డి,విద్యార్థి యువ నాయకులు గంగరాజు తదితరులు మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ లోని షాజహాన్ పూర్ లో 1900 సంవత్సరం అక్టోబర్ 22వ తేదీన,పెద్ద జమీందారీ కుటుంబం లో జన్మించిన అష్ఫాఖుల్లా ఖాన్ విద్యార్థి దశనుండే దేశభక్తి,జాతీయ భావాలు అలవర్చుకున్నారని,మితిమీరిపోతున్న ఆంగ్లేయుల ఆగడాలవల్ల వలస పాలకులపై తీవ్ర విముఖతను పెంచుకొని, రాంప్రసాద్ బిస్మిల్ నాయకత్వంలో స్థాపించిన హిందుస్థాన్ రిపబ్లిక్ అసోసియేషనులో చేరి,ఆయనకు ప్రాణ స్నేహితుడుగా మారాడని,దేశంలోని ముస్లిం యువకులలో దేశభక్తి భావాలు పెంపొందించడంలో ఎంతగానో కృషి చేశాడని కొనియాడారు.బ్రిటిష్ ప్రభుత్వం దోపిడీ,హత్య కేసులు నమోదు చేసి,రాంప్రసాద్ బిస్మిల్,అష్ఫాఖుల్లా ఖాన్,రాజేంద్ర లాహిరి,రోషన్ సింగ్ లను అరెస్టు చేసి,1927 డిసెంబర్ 19న ఈ అమరవీరులను ఉరితీసారని ఆవేదన చెందారు.అమరజీవి అష్ఫాఖుల్లా ఖాన్ దేశంలోని ఏడు కోట్ల ముస్లింలలో దేశ స్వాతంత్రం కోసం ఉరికంబాన్ని ఎక్కబోతున్న మొట్టమొదటి అద ృష్టవంతుడిగా గర్వపడుతున్నానంటూ ఉరితాడును ముద్దాడి తానే మెడలో వేసుకున్నారని,భరతమాత స్వేఛే కోసం సర్దార్ భగత్ సింగ్,రాజగురు,సుఖ్ దేవ్ కంటే నాలుగు సంవత్సరాల ముందే ఉరిశిక్ష పడిన దేశభక్తుడు హష్ఫాఖుల్లా ఖాన్ అని అన్నారు.ఈ యొక్క మహనీయుల స్ఫూర్తితో మనం కులాల మతాలకు అతీతంగా ఐకమత్యంగా ముందుకు వెళ్లడానికి క ృషి చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో రఫీ,బాస్ నాయకులు సింగన్న,సచిన్, అయూబ్ ఖాన్ ,కాలేషా, విద్యార్థి నాయకులు గంగారాజ్ ,కార్మిక నాయకులు సలీం భాషా, ఆజాద్ భాషా, వేమ నారాయణ, బాస్,ఎంఆర్ పిఎస్ నాయకులు చంద్ర మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
శనివారం
20 డిసెంబర్ 2025

# ప్రజల సమస్యలే అజెండా రైల్వే కోడూరు ప్రజా దర్బార్

### టిడిపి ఇంచార్జీ కుడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లి, పుల్లంపేట,పెనగలూరు, చిట్వేల్ , రైల్వే కోడూరు ఐదు మండలాల్లో సహా భూ సమస్యలపై ప్రత్యేక దృష్టిని ప్రజా దర్బార్‌లో ముక్కా రూపానంద రెడ్డి ప్రజలకు భరోసాను ఇచ్చారు. ఆయన శుక్రవారం ఉదయం రాఘవరాజుపురంలో ప్రజా దర్బార్‌కు భారీ స్పందన లభించింది.ప్రజల సమస్యలపై



వెంటనే స్పందించి అధికారులకు చర్యలు తీసుకోవాల్సిందిగా టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి ఆదేశించారు.సమస్యలు విన్న వెంటనే చర్యలు పరిష్కార దిశగా ప్రజా దర్బార్‌లో అధికారులకు ముక్కా రూపానంద రెడ్డి సూచించారు. ప్రజల నమ్మకానికి ప్రతీకగా ప్రజా దర్బార్ కూటమి ప్రజాపాలనకు ముక్కా రూపానంద రెడ్డి నిబద్ధతకు నిదర్శనం అని అంటారు. స్థానిక మండలం లో రాఘవ రాజుపురం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల నుంచి సుమారు 60కి పైగా వినతులు అందాయి.వినతులను రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇన్‌చార్జీ, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి స్వీకరించారు. ప్రతి సమస్యను వ్యక్తిగతంగా అడిగి తెలుసుకున్నారు. అందిన ఫిర్యాదుల్లో ఎక్కువగా భూ సంబంధిత సమస్యలు, రోడ్ల సమస్యలు, మౌలిక సదుపాయాలకు సంబంధించిన అంశాలు ఉన్నాయి. దీంతో ముక్కా రూపానంద రెడ్డి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలుతీసుకోవాలనిఆదేశించారు.ప్రజల సమస్యల పట్ల టిడిపి ఎల్లప్పుడూ బాధ్యతతో వ్యవహరిస్తుందని స్పష్టం చేస్తూ అన్ని సమస్యలు త్వరలోనే పరి



ష్కారం అవుతాయనే భరోసాను ప్రజలకు ఇచ్చారు. ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమై సమస్యలను పరిష్కరించడమే ఎన్డీయే కూటమి లక్ష్యమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డితో పాటు మైనార్టీ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం, అనంత రాజు పేట చెందిన టిడిపి నాయకులు ఆకేపాటి సుకుమార్ రెడ్డి కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.



# ప్రజా గర్జనతో మారుమోగిన రాజంపేట

### రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రంగా చేయాలని పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** రాజంపేటలో జేఏసీ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా కేంద్రంలో రాజంపేటను చేయాలని గత కొద్దిరోజులుగా రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం పాత బస్టాండులోని సర్కిల్ నందు మిట్టమీదిపల్లి గ్రామపంచాయతీ ప్రజలు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. వారికి మద్దతుగా శ్రీశైల దేవస్థానం ధర్మకర్తల్లి మండలి చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు సంఘీభావం తెలిపి అనంతరం ప్రజా గర్జన ర్యాలీలో పాల్గొని సబ్ కలెక్టర్ కార్యాలయంలో మాట్లాడుతూ రాజంపేట ప్రాంతానికి భౌగోళికంగా సామాజికంగా అన్ని విషయాల్లో జిల్లా కేంద్రం అయ్యే అర్హత ఉన్న రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ కోణంలో చూస్తున్నదని అలా కాకుండా రాయచోటి రైల్వే కోడూరు రాజంపేట ఈ మూడు ప్రాంతాలకు రాజంపేట మధ్యలో ఉన్నదని అన్ని రకాల వనరులు ఉన్నాయని కావున ప్రజలకు ఇబ్బంది కలగకుండా రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రం చేయాలని పోతుకుంట డిమాండ్





చేశారు. ఇప్పటికే వారు రాష్ట్ర ముఖ్యమంత్రిని సచివాలయంలో కలిసి వారికి ప్రత్యేకంగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీనాయకులుప్రభాకర్‌నాయుడు లక్ష్మీనారాయణ టిడిపి రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి జగన్మోహన్రాజు బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ జనసేన నాయకులు అధికారి కృష్ణ శ్రీనివాసరాజు మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నేసుబ్బ నరసింహులు అన్ని ప్రాంతాల ప్రజలు మహిళలు యువతీ యువకులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కువైట్లో సుగవాసి ప్రసాద్ బాబుకు అభినందన సభ



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** రాజంపేట మాజీ పార్లమెంట్‌సభ్యులు,రాయచోటి మాజీ శాసన సభ్యులు కీ.శే. సుగవాసి పాలకొండ రాయుడు తనయుడు యువ నాయకుడు సుగవాసి ప్రసాద్ బాబు రాజంపేట పార్లమెంటరీ తెలుగుదేశం అధ్యక్షులుగాబాధ్యతలు స్వీకరించబోతున్న సందర్భంగా కువైట్‌లోఉన్నఎన్డీఏకూటమి నాయకులు, కార్యకర్తలుఅభిమానులుఅందరినీ కలుపుకొని ఫర్వానియా ప్రాంతంలో ఉన్న ద్వైహీ ప్యాలెస్ లో జననేన పార్టీ కువైట్ టీం అధ్యక్షులు యర్రంశెట్టి హరిబాబు రాయల్ అధ్యక్షతన అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. యర్రంశెట్టి హరిబాబు రాయల్ పిలుపుమేరకు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ తరపున ఎన్నారై తెలుగుదేశం సీనియర్ నాయకులు, ఎన్నారై తెదేపా గల్ఫ్ కౌన్సిల్ సభ్యులు కోడూరి వెంకట్ తెదేపా నాయకులు కార్యకర్తలు, భాజపా కార్యకర్తలు మరియు కులమత పార్టీలకు అతీతంగా సుగవాసి కుటుంబ అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హరిబాబు రాయల్ మరియు టీం, కోడూరి వెంకట్ మరియు తెదేపా భాజపా నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ కువైట్ దేశంలో వర్షాన్ని, చలిని సైతం లెక్క చేయకుండా ఇంత మంది అభిమానులు కులమత పార్టీలకు అతీతంగా అభినందన సభకు హాజరై



జయప్రదం చేయడం సుగవాసి పాలకొండ రాయుడు తనయుడు యువ నాయకుడు ప్రసాద్ బాబు వారి కుటుంబం పైన ఉన్న అభిమానం, నమ్మకానికి నిదర్శనం అని కొనియాడారు..ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేసిన అందరికీ హరిబాబు రాయల్ మరియు కార్యవర్గం హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## సుగవాసి ప్రసాద్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసిన అన్నమయ్య జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు



**కలకడ, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన సుగువాసి ప్రసాద్ బాబుని అన్నమయ్య జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, బండ కింద మనోహర్, సత్యాల రామకృష్ణ నేడు రాయచోటి గాలివీడు రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం డివీఎంసీ సభ్యులు జిల్లాలో ఎస్సీ, ఎస్టి ప్రజల అభివృద్ధికి తమరు కృషి చేయాలని సుగవాసి ప్రసాద్ బాబుని కోరడంతో త్వరలో జిల్లా పర్యటనలో భాగంగా ఎస్సీ ,ఎస్టీ సమస్యలను గుర్తించి పరిష్కార మార్గం చూపుతానని ప్రసాద్‌బాబుతెలిపారనిపాలకుంట శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు విశ్వనాథ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో సమిత్వ సర్వేపై సబ్ కలెక్టర్ పర్యటన




**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలం లో జరుగుతున్న భూ సర్వే లకు రాజంపేట సబ్ కలెక్టర్ భావన ఆకస్మిక పర్యటన చేశారు. నాగిరెడ్డి పల్లి మేజర్ పంచాయతీ లోని నాగిరెడ్డి పల్లి గ్రామం నందు సమిత్వ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేసే సర్వే . గ్రామంలో గల ఇంటి ఇంటి సర్వే గత కొన్ని రోజులుగా సర్వే చేపడుతున్న విషయం తెలిసిందే.. సబ్ కలెక్టర్ పూర్తి వివరాలపైగురువారం ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగింది. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ సమిత్వ సర్వే ఖచ్చితంగా త్వరిత గతిన పూర్తి చేయాలని మండలఅధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జి. ఆమరేశ్వరి, ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో మాల్యాద్రి, రెవెన్యూ అధికారి సుశీల్ కుమార్ మరియు అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## జెఎన్టియుఏ సౌత్ షటిల్ బ్యాడ్మింటన్ జట్టుకు ఆదిత్య విద్యార్థి ఎంపిక

### – అభినందించిన కళాశాల డైరెక్టర్ ఎస్.రామలింగా రెడ్డి

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి బీటెక్ సీ.ఎస్.ఈ ద్వితీయ సంవత్సరం చదువుతున్న జి.ప్రశాంత్ మంగళవారం కుప్పం ఇంజనీరింగ్ కళాశాల,(కుప్పం) నందు జరిగిన జెఎన్టియుఏ సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ షటిల్ బ్యాడ్మింటన్ (పురుషుల) జట్టుకు ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా శుక్రవారం కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి విద్యార్థిని అభినందిస్తూ భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కళాశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు రావాలని విద్యార్థిని అభినందించారు.కళాశాల చైర్మన్ ఆర్.రామ్మోహన్ రెడ్డి ప్రెసిడెంట్ ఎం.నాగ మల్లారెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్.పి.రాయుడు సీ.ఎస్.ఈ డిపార్టుమెంట్ హెడ్ కె.లక్ష్మయ్య,మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం ఎ.విజయ్ భాస్కర్ నాయుడు ఫిజికల్ డైరెక్టర్లు ఆర్. సురేంద్రబాబు,ఎస్.జబీవుల్లా వివిధ విభాగాధిపతులు,అధ్యాపకులు తన సహచర విద్యార్థులు ప్రశాంత్ ని ప్రత్యేకంగా అభినందిస్తూ భవిష్యత్తులో రాష్ట్ర,జాతీయ స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ నందు సత్తాచాటాలని ఆకాంక్షించారు.



## బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

వెలుగు ఏపిఎం, యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఖాదర్ వలీ



**వీరబల్లి, మేజర్‌న్యూస్** : వీరబల్లి మండలం లో బ్యాంకు రుణాలను సద్విని యోగం చేసుకోవాలని వెలుగు ఏపిఎం యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఖాదర్ వలీ, శ్రీనివాస్ కోరారు. శుక్రవారం తాటిగుంటపల్లి గ్రామ సమాఖ్య 1 కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు సానిపాయ యూనియన్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ తక్కువ వడ్డీతో మహిళా సంఘాలకు 20 లక్షలవరకు రుణాలు అందించడం జరుగుతుందన్నారు అలాగే జీవనోపాదుల ఏర్పాటుకువ్యక్తిగతరుణాలుఆరులక్షలవరకు అందించడం జరుగుతుందన్నారు వెలుగు ఏపీఎం ఖాదర్ వలీ మాట్లాడుతూ స్థిరమైన జీవనోపాదులకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి అన్నారు పుస్తక నిర్వహణ ప్రతినెల రుణాలు చెల్లింపు సక్రమంగా జరుపుకోవాలని ఈ కార్యక్రమంలో స్థానిక సీసీ కృష్ణయ్య వివో ఏ కత్తి బాబు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## చౌకిళ్లవారిపల్లె మదీనా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు

– హాజరైన మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్



**నిమ్మనపల్లె,మేజర్‌న్యూస్** : ప్రతి శుక్రవారం మసీదులలో జరిగే ప్రత్యేక ప్రార్థనలలో ఎక్కడో ఒకచోట మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్ పాల్గొనడం ఆనవాయితీ చేసుకున్నారు.మత ప్రార్థనలకు శుక్రవారం పవిత్రమైన రోజు,మధ్యాహ్నం మసీదులలో ప్రత్యేక సామూహిక ప్రార్థన (జుమా నమాజ్) చేయడం ఆనవాయితీగా వస్తోందని వైసిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్ పేర్కొన్నారు.మదనపల్లె అసెంబ్లీ నియోజకవర్గం,నిమ్మనపల్లె మండలం,తవళం పంచాయతీ,చౌకిళ్లవారిపల్లి మదీనా మసీదులో నిసార్ అహ్మద్ ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక ముస్లిం మత పెద్దలు,వైసిపి నాయకులు నిసార్ అహ్మదుకు స్వాగతం పలికారు. అనంతరం ముస్లింలతో కలిసి మత ప్రార్థనలలో పాల్గొన్నారు.ప్రార్థనల అనంతరం స్థానికులతో కాసేపు ముచ్చటించారు.ఈ కార్యక్రమానికి షేక్ సయ్యద్ సాబ్, గులాం అలీ,చాంద్ బాషా,సయ్యద్ బాషా,రఫీ, గౌస్, అన్వర్,ఇస్మాయిల్ ఖాన్, సద్దాం,షఫీ,మౌలా,దావూద్,ఎన్.నవాజ్,షానవాజ్,ఫక్రుద్దీన్,ఖిజర్ ఖాన్,నూర్ మొహిద్దీన్,సాదిక్,సమద్,ఎస్.అబ్దుల్ అబ్దుల్లా,జైన్,అబ్దుల్లా భాయి, యాసీన్, సాదిక్,రియాజ్ మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోపై ప్రజలకు అవగాహన ర్యాలీ

డాక్టర్ అన్సారి



**చిట్వేలి,మేజర్‌న్యూస్** : మహమ్మారి పోలియోనుండి మన పిల్లలను మనం కాపాడుకునేందుకు అది పోలియో చుక్కతోనే సాధ్యమని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చిట్వేలి ప్రభుత్వాసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అన్సారీ, వెల్లడించారు. శుక్రవారం, ప్రభుత్వ ఆసుపత్రిలోని సిబ్బందితో కలిసి హెల్త్ సూపర్వైజర్ ఇస్మాయిల్ భాష, విజయ్ కుమార్, పోలియో చుక్కలపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు మిస్ కాకుండా పల్స్ పోలియో రెండు చుక్కలు వేయించుకోవాలని సూచించారు. ఈనెల 21వ తేదీ ఆదివారం, ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రతి గ్రామంలోనూ బస్టాండు ప్రధాన కార్యాలయాల వద్ద ఏర్పాటు చేయబడిందని తెలియజేశారు. పోలియో చుక్కలపై ప్రజల్లో పూర్తి అవగాహన పెంపొందించేందుకు ర్యాలీ నిర్వహించామన్నారు. పల్స్ పోలియో చుక్కలు వేయించుకునే విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకుని మరవకుండా పిల్లలకు చుక్కలు వేయించాలని సూచించారు. పోలియో మహమ్మారిని తరిమి కొట్టాలంటే పోలియో చుక్కలతోనే సాధ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలుఆశావర్కర్లు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పుల్లంపేట మండల విద్యార్థులకు అటవీ క్షేత్ర పర్యటన - పర్యావరణ అవగాహన పెంపు



**పుల్లంపేట,మేజర్ న్యూస్** : పుల్లంపేట మండలం పరిధిలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు జ్ఞాన సముపార్జనలో క్షేత్ర పర్యటనలు చాలా కీలకమన్న సూత్రాన్ని ముందుంచుకుని, అటవీ ప్రాంతం పర్యటన నిర్వహించారు. మండల విద్యాధికారి జి. చక్రధర్ రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడిన జి. చక్రధర్ రాజు, జ్ఞాన సముపార్జనలో క్షేత్ర పర్యటనలు చాలా అవసరమని, ప్రత్యక్ష అనుభవం ద్వారా నేర్చుకోవడానికి ఇవి దోహదపడతాయని పేర్కొన్నారు. పర్యావరణ విద్య విద్యార్థులకు అత్యంత ఆవశ్యకమన్నారు. "పర్యావరణం మీద అవగాహన కలిగి ఉంటేనే రేపటి పౌరులుగా తయారవ్వగలరు. అప్పుడు మీరు పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టడంలో, అడవుల సంరక్షణలో ముందుకు వస్తారు" అని విద్యార్థులను స్ఫూర్తిగా పిలుపునిచ్చారు.క్షేత్ర పర్యటనలో భాగంగా, అటవీ అగ్నిమాపకులు అడవిలో మంటలు వ్యాపించకుండా ఏర్పరచే "ఫైర్ వాల్స్" అగ్ని నియంత్రణ విధానాలను విద్యార్థులకు ప్రదర్శిం చారు. సాయంత్రంరాజంపేట నగరవనంలో పర్యావరణం పై చిత్రలేఖన, వాదప్రతివాద (విస్) పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.తుమ్మలబైలు అటవీ ప్రాంతం రాజంపేట నగరవనం వీక్షించిన విద్యార్థులు అందరూ తమ భావాలనువ్యక్తపరుస్తూతోటివిద్యార్థిని విద్యార్థులతో ఇంత ఆనందకర ఈ విద్యాత్మక పర్యటనలో ఎంతో సంతోషంగా, ఆనందంగా గడపడం ఇంత మంచి అవకాశం కల్పించిన మండల విద్యాధికారి జి. చక్రధర్ రాజుకు విద్యార్థులు తమ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దత్తాత్రేయ, ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ నాగేంద్ర నాయక్ ఆయన సిబ్బంది విద్యార్థులను జాగ్రత్తగా తీసుకుని రావడంలో ప్రముఖ పాత్ర పోషించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధానో పాధ్యాయులు మురళీధర్, అలీ అక్బర్, ఉపాధ్యాయులు భారతి, స్రవంతి .సర్తాజ్ హుస్సేన్, సుబ్బారెడ్డి, నరసింహులు, నాగరాజు, ఎం.ఐ.ఎస్ శివ తదితరులు పాల్గొన్నారు.



## భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో అమావాస్య పూజలు

అమావాస్య పూజలు నిర్వహించిన మహిళలు



**చిట్వేలి, మేజర్‌న్యూస్** : భద్రకాళి సమేత వీరభద్ర స్వామి, ఆలయంలోశుక్రవారం,అమావాస్య పూజలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మృత్యుం జయ, కంకర్యాలను ప్రత్యేక అలంకారాలను నిర్వహించారు. అమావాస్య పూజలు నిర్వహణ విధి విధానం భక్తులకు వివరించారు. మహిళల చే కుంకుమార్చన అమ్మవారి ఎదుట నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు మహా మంగళహారతి అనంతరం ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాల వినియోగాన్ని ఏర్పాటు చేశారు.

## మదనపల్లె పట్టు చీరలకు భౌగోళిక సూచిక గుర్తింపుకై దరఖాస్తు

మిట్స్ యూనివర్శిటీ ఎంఐటిఎస్ – ఐపిఎఫ్‌సి మద్ధతు – ప్రో ఛాన్సులర్ డాక్టర్ ఎన్.ద్వారకానాథ్ వెల్లడి



**కురబలకోట,మేజర్‌న్యూస్** : మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ వారు ఎంఐటిఎస్–ఐపిఎఫ్‌సి,మదనపల్లె మద్దతుతో మదనపల్లె పట్టు మరియు పట్టు చీరల కోసం భౌగోళిక సూచిక (జిఐ) ట్యాగ్ దరఖాస్తు సమర్పించబడిందని యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లె పట్టు మరియు పట్టుచీరలు వాటి ఉన్నతమైన నాణ్యత,మెరుపు మరియు తేలికపాటి అల్లికకు ప్రసిద్ధి చెందాయని,ఈ వస్త్రాలను సాంప్రదాయ మగ్గాలపై నేస్తారని మరియు ఇవి క్లిష్టమైన డిజైన్లు మరియు ప్రకాశవంతమైన రంగులతో ప్రత్యేకతను కలిగి ఉంటాయన్నారు.ఈ ప్రాంతపు విలువైన ఉత్పత్తుల యొక్క ప్రత్యేక గుర్తింపును పరిరక్షించడానికి మరియు ప్రోత్సహించడానికి ఒక ముఖ్యమైన చర్యగా,ఆంధ్రప్రదేశ్‌లోని మదనపల్లెకు చెందిన శ్రీచౌడేశ్వరి సిల్క్ చీరల సొసైటీ,చెన్నైలోని భౌగోళిక సూచికల రిజిస్ట్రీ,ఐపిఆర్ కార్యాలయంలో మదనపల్లె పట్టు మరియు పట్టు చీరల కోసం అధికారికంగా భౌగోళిక సూచిక (జిఐ) ట్యాగ్ కోసం దరఖాస్తు చేసుకుందన్నారు.మదనపల్లె పట్టు మరియు పట్టు చీరలను మదనపల్లె ప్రాంతానికి ప్రత్యేకంగా ముడిపడి ఉన్న ఒక ప్రత్యేక ఉత్పత్తిగా గుర్తించడమే లక్ష్యంగా పెట్టుకున్న ఈ దరఖాస్తును, జిఐ ట్యాగ్ ప్రక్రియకు చట్టపరమైన ప్రతినిధిగా వ్యవహరిస్తున్న మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీఅండ్ సైన్స్ (ఎంఐటిఎస్) ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్ (ఐపిఎఫ్‌సి), మదనపల్లె యొక్క చట్టపరమైన మద్దతుతో దాఖలు చేశారన్నారు.ఈ సందర్భంగా శ్రీ చౌడేశ్వరి సిల్క్ చీరల సొసైటీ ప్రతినిధి, కార్యదర్శి ఎం.రాజా నారాయణ మాట్లాడుతూ జిఐ రక్షణ సాంప్రదాయ ఉత్పత్తితయారీ ప్రక్రియకు సహాయ పడుతుందని,రైతులు, నేత కార్మికులు,తయారీదారుల జీవనోపాధిని మెరుగుపరుస్తుందని,ఈ జిఐ గుర్తింపు ద్వారా మదనపల్లె ప్రాంతం ప్రయోజనం పొందుతుందని మరియు ఈ అసాధారణ ఉత్పత్తుల ప్రత్యేకతను కాపాడుతుందని మేము నమ్ముతున్నామన్నారు.ప్రో ఛాన్సులర్ ఎన్.ద్వారకానాథ్ మాట్లాడుతూ రైతులు,నేత కార్మికులు, తయారీదారులు జిఐ ట్యాగ్ యొక్క సంభావ్య ప్రయోజనాలపై ఆశాభావంతో ఉన్నారని, మదనపల్లెలోని మిట్స్ – ఐ.పీ.ఎఫ్.సి మద్దతుతో మరియు శ్రీచౌడేశ్వరి సిల్క్ శారీస్ సొసైటీ యొక్క సామూహిక ప్రయత్నాలతో మదనపల్లె పట్టు మరియు పట్టు చీరలు దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో ఉజ్వల భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్నాయని ఆశాభావ వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అడ్వైజర్ ఆర్ అండ్ డి డాక్టర్ తులసీరామ్ నాయుడు అసోసియేట్ డీన్ ఆర్ అండ్ డి డాక్టర్ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ట్రైనింగ్ విలువైనది జాగ్రత్తగా వ్యవహరించాలి

పోలీస్‌గా ఎంపికైన ముగ్గురిని సత్కరించిన ఎస్సై వినోద్ కుమార్



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** పోలీస్ అంటే ఓ గర్వకారణం అని ఉన్నతమైన స్థానంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఎంపికైన ముగ్గురు కానిస్టేబుల్ కు ఎస్సై శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం, చిట్వేలి మండలానికి చెందిన ముగ్గురు కానిస్టేబుల్‌కి ఎంపికయ్యారు. వారిని పోలీస్ స్టేషన్కు పిలిపించి సిబ్బందితో కలిసి ఎస్సై వినోద్ కుమార్, సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 నెలల పాటు ట్రైనింగ్ కు వెళుతున్న ముగ్గురు కానిస్టేబుల్ లకు పలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎంత కఠినంగా ఉంటుందో వారికి అంత ఎదుగుదల ఉంటుందని గుర్తు చేశారు. పోలీసు వృత్తిలోఎంతోవిలువైన లక్షణాలు ఉన్నాయని వాటిని అలమర్చుకొని ట్రైనింగ్లో ఉత్తీర్ణతసాధించాలనిఆయనఆకాంక్షించారు. ఈ నెల 22 నుండి తిరుపతిలోని కళ్యాణ్ డ్యాం దగ్గర ట్రైనింగ్ పొందేందుకు ముగ్గురు కానిస్టేబుళ్లు ఎంపికైన వారు వెళుతున్న సందర్భంగా పోలీస్ యంత్రాంగం తరపున వారికి శుభాకాంక్షలుతెలియజేసుకున్నామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు

## పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయండి

– పీలేరు సర్పంచ్ డాక్టర్ హబీబ్ భాషా



**పీలేరు మేజర్‌న్యూస్** : పల్స్ పోలియో కార్యక్రమం డిసెంబర్ 21న జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా వైద్య సిబ్బందికి సూచించారు. గురువారం పంచాయతీ కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిచే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కరోనా సమయంలో కూడా క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రాణాలకు తెగించి ప్రజలను కాపాడారని గుర్తు చేశారు. వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా డిసెంబర్ 21న జరుగనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో అర్హులైన పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల వరకు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసి, వేయించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం వార్డు సభ్యులు, ఆరోగ్య సిబ్బంది పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## నేడు కూల్ డ్రింక్స్ పూలబాలలకు హక్కుల వేలం

**సంబేపల్లి, మేజర్‌న్యూస్ :** దేవరాయ నల్ల గంగమ్మ ఆలయం నందు శీతల పానీయాలు పూలమాలలు విక్రయాలకు శనివారం ఉదయం 10 గంటలకు వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో కొండారెడ్డి చైర్మన్ సుబ్బరాజు యాదవ్ తెలిపారు. ఒక సంవత్సర కాలానికి బహిరంగ వేలాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు వేలం నందు పాల్గొనే వారు పదివేల రూపాయలు ధరావత్ చెల్లించి పాటలో పాల్గొనాలన్నారు పూల హారాలు శీతల పానీయాలు దక్కించుకున్న వారు ఆలయ కమిటీ నిర్దేశించిన ధరలకే అమ్మాలన్నారు. హిందూ మతస్తులు మాత్రమే వేలంపాటలో పాల్గొనాలని సూచించారు. ఆసక్తిగల వారు వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు.

## జిల్లా కేంద్రం కోసం 22న భారీ ర్యాలీ

**పుల్లంపేట,మేజర్ న్యూస్ :** రాజంపేట ని జిల్లా కేంద్రం గా చెయాలి అని 22వ తేదీన పుల్లంపేట హై స్కూల్ గ్రౌండ్ నుంచి గ్రామం లో ర్యాలీ జరుగుతుంది.పుల్లంపేట మండల కేంద్రంలో జేఏసీ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలనుండి మహాధర్నాజరుగుతుంది.కావున ఈ కార్యక్రమానికి స్వచ్ఛందం గాగ్రామప్రజలు,కులసంఘాలు , స్కూల్ యాజమాన్యాల, విద్యార్థి సంఘాలు, అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.కావునసోమవారంఉదయంపుల్లంపేట ప్రజలం దరూ ర్యాలీలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

## వ్యాసరచన పోటీల్లో విద్యార్థి గురు చరణ్‌కు మొదటి బహుమతి

### అందించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి

**పీలేరు మేజర్‌న్యూస్ :** ఈనెల 14 నుండి 20 వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు పీలేరు డివిజన్ స్థాయిలో ఏపీ ఎస్పీడీసీఎల్ విద్యుత్ అధికారులఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీలేరు డివిజన్ఎగ్జిక్యూటివ్ఇంజనీర్చంద్రశేఖర్ రెడ్డిపాల్గొన్నారు. అందులో భాగంగా కలికిరి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో ఇంధన పొదుపు వ్యాస రచన పరీక్ష పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఉత్తీర్ణత సాధించి మొదటి బహుమానం ఎస్. గురు చరణ్‌కు ఏపీ ఎస్పీడీసీఎల్ పీలేరు డివిజన్ ఈఈచంద్రశేఖర్ రెడ్డి, ప్రభుత్వ పాలిటెక్నికల్ కాలేజ్ హెచ్ఎం, పీలేరు ఏపీఎస్పీడీసీఎల్ఏఈ ఖాదర్ ఇలాహి చేతుల మీదుగా అందజేశారు. ఈఈ చంద్రశేఖర్‌రెడ్డిమాట్లాడుతూవిద్యార్థినివిద్యార్థులువిద్య,ఆటల పోటీలు, పరీక్షల తోపాటుఅన్నిరంగాల్లోముందు వరుసలో రాణించాలని ఆయన సూచించారు.



## నేడు విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఆగమన 2K25 ఫ్రెషర్స్ డే

– విద్యార్థులు,తల్లిదండ్రులు హాజరై జయప్రదం చేయాలి – ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి పిలుపు

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** కురబలకోట మండలం,అంగళ్లు సమీపంలో ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ నందు 2025వ సంవత్సరం సెప్టెంబర్ నెల నందు మొదటి సంవత్సరం అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులందరికీ రెండవ సంవత్సరం చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులకు నేడు అనగా శనివారం ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్ చేయుటకు సన్నాహాలు చేయుచున్నారు.ఈ కార్యక్రమాన్ని ఆగమన చేస్తూ ఇంజనీరింగ్ చదువుతున్న మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులుఅధ్యాపకులు కలిసి బ్యానరుని ఆవిష్కరించారు.జూనియర్ సీనియర్ విద్యార్థులందరూ కలసిమెలిసి నాలుగు సంవత్సరాలు చదవాల్సి ఉంటుంది.కాబట్టివారి మధ్య సాన్నిహిత్య సంబంధాలు పెం పొందించుకొనుటకు వివిధ రకాల ఆటలు పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో గెలుపొందిన విద్యార్థులకు ఆగమన 2K25 ప్రోగ్రామ్ నందుబహుమతులుఅంద జేస్తారు.ఈ కార్యక్రమం నందు చీఫ్ గెస్ట్,గెస్ట్ ఆఫ్ హానర్ కాలేజ్ యాజమాన్యంవిద్యార్థులనుఉద్దేశించి ప్రసంగిం చనున్నారు. ఐతదుపరి విద్యా ర్థులు వారి నైపుణ్యా లను ఫ్లాష్ మాబ్,స్కిట్ నృత్య కార్యక్రమాలు ప్రదర్శించవచ్చని డీన్ పబ్లిక్ రిలేషన్ పూజారి అంజప్ప తెలియజేశారు.ఈకార్యక్రమానికిమొదటి రెండవ సంవత్సరంచదువుతున్నప్రతి విద్యార్థి తప్పు కుండా హాజరవ్వాలనిప్రిన్సిపల్‌డాక్టర్‌డి.రమణారెడ్డి తెలిపారు.




# రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలి

నరవక్కటి పల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపిటిసి. నరసింహ





**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని శుక్రవారంరాజంపేటలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ భారీ ర్యాలీలో ఒంటిమిట్ట మండల తెలుగు దేశం పార్టీ నాయకులు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీటీసీ నరసింహ మాట్లాడుతూ ఎప్పటి నుండో ప్రజల మనసుల్లో రాజంపేట ను అన్నమయ్య జిల్లాగా ప్రకటిస్తారని ఆశించారని కానీ అప్పటి ప్రభుత్వం రాజంపేట ప్రజలకు మొండి చేయి చూపించిందని, అప్పటి ప్రభుత్వం తప్పును కూటమి ప్రభుత్వం సరిదిద్ది రాజంపేట ను జిల్లా కేంద్రంగా ప్రకటించి, ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మైనార్టీ అధ్యక్షుడు గఫూర్ రెహమాన్ మాట్లా డుతూ అన్నమయ్య నడయాడిన ప్రాంతాన్ని వదిలి రాయచోటి ని అన్నమయ్య జిల్లాగ గత ప్రభుత్వం ప్రకటిచడం రాజంపేట ప్రజలకు ద్రోహం చేసిందని, ప్రజల మనోభావాలను గౌరవించి, గత ప్రభుత్వం చేసిన తప్పును సరి దిద్ది రాజంపేటను జిల్లా కేంద్రంగా, కూటమి ప్రభుత్వం ప్రకటించాలని వారు కోరారు ఈ భారీ ర్యా లిలో స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు,టీచర్లు రాజంపేట నియోజకవర్గం మండల ప్రజలు, వ్యాపారులు, మహిళలు, స్వచ్ఛందగా పాల్గొని రాజంపేట ను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని నినాదాలు చేశారు. ఈ భారీ ర్యాలీలో ఎస్. సి. సెల్ కార్యదర్శి బి. గోవింద, సభ్యుడు యం. పెద్ద సుబ్బయ్య, కో ఆర్డనేటర్ యం. రవి శంకర్, పాల్గొన్నారు.

## ఈనెల 21న జనహృదయనేత జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

– పార్టీ నాయకులు,కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలి – వైకాపా జిల్లా యువజన కార్యనిర్వాహక కమిటీ సభ్యులు నరసింహులు నాయుడు పిలుపు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఆదివారం మదనపల్లెలో జిల్లా ప్రభుత్వ సర్వజన బోధన ఆసుపత్రి నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,వైఎస్ఆర్సిపి అధినేత వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వైకాపా అన్నమయ్య జిల్లా యువజన కార్య నిర్వాహక కమిటీ సభ్యులు నరసింహులు నాయుడు తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ రోగులకు పాలు,పండ్లు,బ్రెడ్లు పంచి పెట్టడం జరుగుతుంది తెలిపారు.ఈ కార్యక్రమానికి పార్టీ ముఖ్య అతిథిగా వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త నిసార్ అహ్మద్,వైఎస్ఆర్సిపి యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి,బీసీ కమిషన్ మెంబర్ జన్నే శేషాచలపతి నాయుడు,కొత్తపల్లె మహేష్ బాబులు హాజరవుతున్నారని పేర్కొన్నారు.కావున ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు,నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు.అంతే కాకుండా పలు చోట్ల జరిగే వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొనసున్నట్లు ఆయన తెలిపారు.వైఎస్ఆర్సిపి అధికారంలో ఉన్న సమయంలోపేద బడుగు బలహీన వర్గాలకు ,కులమత రాజకీయాలకు అతీతంగా పేదరికమే అర్హతగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైయస్ జగన్మోహన్‌రెడ్డికిమాత్రమేదక్కుతుం దన్నారు.తిరిగి వైఎస్ఆర్సిపి అధికారంలోకి వస్తేనే అర్హులందరికీ న్యాయం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.



## ఉర్దూ భాష వికాసానికి రాష్ట్ర ఉర్దూ అకాడమీ ప్రత్యేక కృషి

– ఉర్దూ ఉపాధ్యాయుడు నాదిర్షా వలి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు – నిమ్మనపల్లిలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు,ర్యాలీ

**నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ 50 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ నూతన చైర్మన్ మహమ్మద్ ఫరూక్ షిబ్లి ఆధ్వర్యంలో ఉర్దూభాష విద్యా సాహిత్య,సాంస్కృతిక,వికాసానికి అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు జాతీయ ఉర్దూ ఉత్తమ అవార్డ్ గ్రహీత,నిమ్మనపల్లి జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల ఉర్దూ ఉపాధ్యాయుడు టి.అబ్దుల్ నాదిర్షా వలి పేర్కొన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉర్దూ అకాడమీ అర్ధ శతాబ్ది ఉత్సవాల "సురూర్ ఎ ఉర్దూ మహోత్సవ్ "ను పురస్కరించుకొని ఈనెల 16 నుండి 20వ తేదీ వరకు ఐదు రోజులపాటు





నిర్వహించడం అభినందనీయమన్నారు.ము స్లిం మైనారిటీల్లో ఉత్సాహం,ఉత్తేజం నింపేందుకు ర్యాలీలు ఆటల పోటీలు,వక్తృత్వ పోటీలు, వ్యాస రచన పోటీలు,కాలిగ్రాఫీ పోటీలు అలాగే జాతీయస్థాయి ఉర్దూ కవి సమ్మేళనం ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ఇందులో భాగంగా నిమ్మనపల్లిలో వందమంది ఉర్దూ పాఠశాల విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు.ఈ ర్యాలీలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొని "సారే జహాన్ సే అచ్చీ,ఉర్దూ జబాన్ హమారీ",అష్ఫకుల్లా ఖాన్ జిందాబాద్, రాంప్రసాద్ బిస్మిల్లా జిందాబాద్" అంటూ పెద్దఎత్తున నినాదాలు చేసి వద్దు భాష గొప్పతనాన్ని ప్రజలకు వివరించడం జరి గిందన్నారు. అదేవిధంగా విద్యార్థులకు ఉర్దూ భాషపై వ్యాసరచనపోటీలునిర్వహించి బహుమతులను ప్రదానం చేయడం జరిగిందన్నారు.ఇంతటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ఉర్దూ అకాడమీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఉర్దూ భాషకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత కృషి చేయాలని కోరారు.

# విశ్వం సీబీఎస్ఈ పాఠశాలలో ముగిసిన నెట్ బాల్ ఎంపికలు



– ఎంపికైన వారిని అభినందించిన చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి

**కురబలకోట,మేజర్‌న్యూస్** : అంగళ్లు సమీపంలోని విశ్వం విశ్వం సీబీఎస్ఈ పాఠశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం వారు గురువారం సీనియర్ మెన్ అండ్ ఉమెన్ ఎంపికలు నిర్వహించడం జరిగింది.జిల్లా జట్టు కోసం ప్రతిభావంతులైన నెట్ బాల్ ఆటగాళ్లను గుర్తించడం ఈ ఎంపిక కార్యక్రమం లక్ష్యం. వివిధ పాఠశాలల నుంచి సీనియర్ మెన్ అండ్ ఉమెన్ వయసు ఉన్న విద్యార్థులు పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించి జిల్లా స్థాయి జట్టులో స్థానం కోసం పోటీ పడ్డారు.నెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ డి.శ్రీనివాసులు రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాంపసులోని ప్రోత్సాహకరమైన వాతావరణాన్ని ప్రశంసించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి అన్నమయ్య జిల్లా పిఈటి,పిడి అసోసియేషన్ డిస్టిక్ ప్రెసిడెంట్ రమేష్ బాబు మరియు ఫిజికల్ డైరెక్టర్ రెడ్డి వరప్రసాద్‌క్రీడాకారులనుఉత్సాహంగా పాల్గొనేందుకు ప్రోత్సహించారు. విశ్వం స్కూల్ సీబీఎస్ఈ ప్రిన్సిపాల్ అయినటువంటి రోజ్లిన్ ప్రియా పిల్లలం దరినీ ప్రోత్సహిస్తూవిద్యార్థులనుఉద్దేశించిఆటల ప్రాముఖ్యత వివరించి పిల్ల లందరూ విజయంసాధించాలనిఆకాంక్షించారు. కార్యక్రమంతో విశ్వం స్కూల్ సీబీఎస్సీ యువ క్రీడాకారులను తమ సామర్థ్యాలను ప్రదర్శిం చడానికి ఒక వేదికను అందించింది.రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులు తూర్పు గోదావరి జిల్లాలో రావులపాలెంలో ఈనెల 27,28 తేదీలలో పోటీలు జరుగను న్నాయి.ఈ క్రీడా కార్యక్రమానికి ఎంపికైన విద్యార్థులు బాలురు విభాగం : భరత్,ఇమ్రాన్, సౌఖత్,తులసికుమార్ రెడ్డి,వీర రాఘవరెడ్డి, ఖాసిమ్,విశాల్, హమీద్,హుస్సేన్, హర్ష,రవితేజ,రాకేష్,చిన్న చెంచు ,జాఫర్, వెంకటరత్నం. బాలికల విభాగం : సాయా రంజిత్, ఐశ్వర్య,హదీసున్, తేజశ్రీ, యజ్ఞశ్రీ, హారిక,జోహార్, అలేఖ్య, మేఘన,ముస్కాన్,అయిషా భాను,అపర్ణ, నజియా ,ప్రహలక్ష్మి,రిజ్వానా భానులు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులను విశ్వం విద్యాసంస్థల అధినేత ఎం.ప్రభాకర్ రెడ్డి ప్రసంగిస్తూ క్రీడాకారులను అభినందించడం జరిగింది.

# పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముక్కా రూపానందరెడ్డి సమావేశం





**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు పార్టీ కార్యాలయంలో టిడిపి ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి గ్రామస్థాయి సమస్యలపై ఫోకస్ ఓబులవారిపల్లి మండల నాయకులు కార్యకర్తలతో ఇంచార్జ్ , కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి కీలక మీటింగ్ ఏర్పాటు చేశారు.పార్టీ బలోపేతమే లక్ష్యంగా ఓబులవారిపల్లి మండల నాయకులు కార్యకర్తలతో ముక్కా రూపానంద రెడ్డి సమావేశమయ్యారు.ప్రజల సమస్యలే ప్రాధాన్యం ఓబులవారిపల్లి మండల నాయకులతో మరియు కార్యకర్తలతో ముక్కా రూపానంద రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు.గ్రామాల అభివృద్ధికి బాట నాయకులతో ముఖాముఖిగా ముక్కా రూపానంద రెడ్డి చర్చలు జరిపారు.రైల్వే కోడూరు రాజకీయాల్లో చురుకుదనం ఓబులవారిపల్లి మండలంలో అభివృద్ధి దిశగా ముక్కా రూపానంద రెడ్డి సమావేశం నిర్వహించారు. కోడూరు పట్టణం రాఘవరాజుపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి ఓబులవారిపల్లి మండలంలోని ప్రతి గ్రామం, పంచాయతీకి చెందిన నాయకులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామస్థాయిలో ఉన్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, ప్రతి గ్రామానికి అవసరమైన అభివృద్ధి అంశాలను సవివరంగా నోట్ చేసుకున్నారు.గ్రామాల్లోని వాటర్ ప్లాంట్లు, సిమెంట్ రోడ్లు, తారు రోడ్లు, గ్రావెల్ రోడ్లు, పాఠశాలలకు సంబంధించిన సమస్యలు, పంచాయతీ స్థాయి సమస్యలపై విస్తృతంగా చర్చించారు. గ్రామాల అభివృద్ధికి ఇంకా ఏమేమి అవసరమోనాయకులనుంచి వివరాలు సేకరించారు.అలాగేగ్రామాల ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు, వాటిని ఎలా సాధించాలన్న అంశాలపై చర్చ జరిపారు. సమస్యలను దశలవారీగా పరిష్కరించే దిశగా ప్రణాళిక రూపొందించు కోవాలని నిర్ణయించారు.ఈసమావేశంలో పార్టీ బలోపేతంపై కూడా ప్రత్యేకంగా చర్చించారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలంగా ముందుకు తీసుకెళ్లేందుకు అనుసరించాల్సిన విధానాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి ఓబులవారిపల్లి మండలానికి చెందిన గ్రామ, పంచాయతీ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.గ్రామాల అభివ ృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఇటువంటి సమావేశాలు నిరంతరం కొనసాగిస్తామని ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి తెలిపారు.

# ఉపాధి హామీ సవరణలకు వ్యతిరేకంగా నిరసన

– విబి–జి ఆర్‌ఎఎమ్ (జి) బిల్లు ఉపసంహరించాలి – సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టం సవరణలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం సాగిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు తెలిపారు.ఈ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించే వరకు పోరాటం సాగుతుందని స్పష్టం చేశారు.శుక్రవారం మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలోని గాంధీ విగ్రహం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న సవరణలను రద్దు చేయాలన్నారు.చట్టబద్ధ హక్కుగా ఉన్న ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు.యుపిఎ ప్రభుత్వంపై వామపక్షాలు తీసుకువచ్చిన ఒత్తిడి ఫలితంగా రూపుదిద్దుకున్న మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టం మౌలిక స్వభావాన్ని కేంద్ర ప్రభుత్వం మారుస్తోందన్నారు.వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ (విబి–జి రాం జి) పేరుతో ఉపాధి హామీ పథకానికి “రాంరాం” పలకనుందన్నారు.ఇప్పటి వరకు వ్యవసాయ కార్మికుల డిమాండుని బట్టి ఉపాధి కల్పించే విధానాన్నిమార్చేసి అవసరాన్ని బట్టి పనులు పెట్టడం అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వీర్యం చేయడమేనని విమర్శించారు.కొత్త పథకంలో పనిదినాలు 100 నుండి 125 రోజులకు పెంచనున్నట్లు చెప్పడం ప్రజలను మభ్యపెట్టేందుకేనన్నారు. వ్యవసాయ పనులు రద్దీగా ఉండే సమయాల్లో 60 రోజుల ఉపాధిని నిలుపుదల చేయడం వల్ల అత్యంత అవసరమైన సమయాల్లో గ్రామీణ కార్మికులకు పని




నిరాకరించబడుతోందని వివరించారు.తద్వారా వారిని కొద్దిమందిగా ఉండే భూస్వాములపై ఆధారపడేలా చేయడం గర్హనీయమన్నారు.యంజిఎస్ఆర్ ఈజిఎగా ఉన్న ఈ పథకం పేరును మార్చడం మహాత్ముడిని అవమానిం చడమేనన్నారు.ఉపాధి హామీ పథకం అమలులో కీలకమైన రాష్ట్రాల భాగస్వామ్యం కొత్త బిల్లు వల్ల నామమాత్రంగా మారుతుందని చెప్పారు. అంతేకాకుండా మరోవైపు 10 నుండి 40 శాతానికి రాష్ట్రాలపై భారం పెంచారని వివరించారు.ఈ పథకం అమలుకు ఇప్పటి వరకు కేంద్రం ఇస్తున్న 90 శాతం నిధులను 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై వేల కోట్ల అదనపు భారం వేస్తున్నారని తెలిపారు.కొత్త పథకం ప్రకారం ఖర్చును ముందుగా రాష్ట్రాలు భరించాల్సి ఉంటుందన్నారు.ఆతర్వాత కేంద్రం తిరిగి ఆ సొమ్మును రాష్ట్రాలకు చెల్లిస్తామని చెబుతుందన్నారు.గ్రామీణులకు మేలు చేసే పథకం పేరులో గాంధీ పేరుని తొలగించడం మాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎంనాయకులు ప్రభాకర్ రెడ్డి,సిఐటియు జిల్లా కోశాధికారి టి.హరిశర్మ, ఆటో యూనియన్ నాయకులు శ్రీరాములు,ఐటియుసి నాయకులు కృష్ణమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మోహన్ రెడ్డి,నాగరాజు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

– వైద్యాధికారులు డాక్టర్ హరివర్మ,డాక్టర్ అశోక్ చైతన్య పిలుపు



**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్** : మండల కేంద్రమైన పెద్దమండ్యం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారులు డాక్టర్ హరి వర్మ మరియు డాక్టర్ అశోక్ చైతన్య ఆధ్వర్యంలో పల్స్ పోలియో శిక్షణ కార్యక్రమంలో భాగంగా 0 –5 సంవత్సరాలలోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయడానికి,ఆరోగ్య సిబ్బంది,ఆశా వర్కర్లు మరియు అంగన్వాడీ సిబ్బందికి అవగాహన శిక్షణా కార్యక్రమం,అవగాహనా ర్యాలీ నిర్వహించారు.ఈ నెలలో జరుగు పల్స్ పోలియో కార్యక్రమాన్ని మండలంలోని 30 పోలియో కేంద్రాలని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మండలం నందు 0 – 5 సంవత్సరాలలోపు టార్గెట్ 2890 పిల్లలు పోలియో చుక్కలు వేయడానికి ప్రణాళికలు చేసుకోవడం జరిగిందన్నారు.21వ తేదీ అనగా (ఆదివారం) పోలియో బూత్ నందు పోలియో చుక్కలు వేయాలని,ఆరోజు మిగిలిన పిల్లలకు సిబ్బంది 22వ తేదీ సోమవారం,23వ తేదీ మంగళవారం ఇంటింట సర్వే చేసి పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని సిబ్బందికి సూచించారు.అందరూ కలిసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ మురళీధర్,ఐసీడిఎస్ సూపర్వైజర్ రమణమ్మ, ఏఎన్ఎంలు, ఎంఎల్పీహెచ్,ఆశా వర్కర్లు మరియు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు

**సంబేపల్లి, మేజర్ న్యూస్ :** అన్నమయ్య గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మేరీ తెరిసా మహిళా మండలి సౌజన్యంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి వారిచే సంబేపల్లిలోని తేజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు డిసెంబర్ 21 ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్య శిబిర నిర్వాహకులు తెలిపారు.సంబేపలిలో కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరమైన వారిని కడపలోని పుష్పగిరి ఆసుపత్రి కి తరలించి అక్కడ ఉచితంగా ఆపరేషన్ల నిర్వహిస్తామని తెలిపారు. భోజన వసతిని ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. కంటి శుక్లాలు గుర్తించిన వారికి కుట్లు లేని ఆపరేషన్లు చేస్తామన్నారు బీపీ షుగర్ ఉన్నవారు కంట్రోల్ చేసుకోవాలని సూచించారు. గుండె జబ్బు ఉన్నవారుతమపాత రిపోర్టులు మందులతో హాజరు కావాలన్నారు ఆపరేషన్కు వచ్చువారుఒక జత బట్టలతో శిబిరానికి రావాలన్నారు. అన్నమయ్య జిల్లాలోని ప్రజలు ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఏమైనా సమాచారం కొరకు ఆర్ఎంపీ వైద్యులు వీరశంకర్ 9866 370 881 మహమ్మద్ రఫీ 90141 00345 సంప్రదించాలన్నారు.

## బెటాలియన్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**సిద్దవటం,మేజర్ న్యూస్ :** సిద్దవటం మండలంలోని భాకరాపేట సమీపంలో ఉన్న 11వ ఏపీఎస్పీ బెటాలియన్‌లో శుక్రవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. 11వ ఏపీఎస్పీ బెటాలియన్ మూడవ గేటు వద్ద ఏర్పాటు చేసిన ఏస్తు ప్రభువు పశువుల పాకను కమాండెంట్ ఆనంద్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం భాకరాపేట ఆర్.సీ. ఎం చర్చి పాస్టర్ షిప్రియాన్ పశువుల పాక వద్ద ప్రార్థనలు ఆలపించారు. అనంతరం కమాండెంట్ ఆనంద్ రెడ్డి సెమీ క్రిస్మస్ కేక్ ను కట్ చేసి క్యాండిల్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు పి.ఎన్.డి ప్రసాద్, రాజశేఖర్, ఏఎస్ఐ మార్క్, ఆర్ఐ లు, ఆర్ఎస్ఐ లు, స్థానిక నాయకులు కేవి సుబ్బయ్య, చెంచయ్య నాయుడు, పాలకొండ్రాయుడు, క్రిష్ణయ్య, సుబ్బరాయుడు, పోలీసులు, పోలీస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ : రైల్వేకోడూరులో అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేట ఏర్పాటు చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న టాక్సీ యూనియన్‌కు మద్దతు తెలిపిన తెలుగుదేశం పార్టీ రాష్ట ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయల్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని తన ఆకాంక్షను తెలియజేశారు.

# అంగన్వాడీ వర్కర్లకు 5జి మొబైల్స్ పంపిణీ

▪ మెరుగైన పనితీరుతో ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి ▪ తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట,మేజర్ న్యూస్** : గర్భిణీలు,బాలింతలు మరియు చిన్నారులకు మరింత వేగంగా సేవలందించేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆశా వర్కర్లకు 5జి అందిస్తున్నామని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేసారు. శుక్రవారం రాజంపేట పట్టణ పరిధిలోని స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నందు రాజంపేట, నందలూరు మండలాలకు చెందిన ఆశా వర్కర్లకు 5జి మొబైల్స్ ను చమర్తి జగన్ మోహన్ రాజు అందజేశారు. గత వైకాపా ప్రభు త్వం ఇచ్చిన 4జి మొబైల్స్ సరిగ్గా పనిచేయలేదని ,అందుకే కూటమి ప్రభుత్వం5జినెట్వర్క్తోమొబైల్ ఫోన్స్ అందజేశామన్నారు. అదే విధంగా సమర్థవంతంగా పనిచేసి ప్రభుత్వానికి మరియు నియోజకవర్గానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులుమేడికొండ రవికుమార్ నాయుడు, సిడిపిఓ నాగలక్ష్మి,సీనియర్ అసిస్టెంట్ ఏఎస్ యువరాజ ప్రాజెక్టు ఇన్స్పెక్టర్ రమేష్, సూపర్వైజర్లు రాణేమ్మ, నాగరత్నమ్మ,రాజంపేట నందలూరు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## రహదారుల అనుసంధానానికి బిజెపి ప్రాధాన్యత

– ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ స్పష్టం



**బి.కొత్తకోట,మేజర్న్యూస్:** దేశవ్యాప్తంగా రహదారుల అనుసంధానానికి భారతీయ జనతా పార్టీ ప్రాధాన్యతనిస్తోందని బిజెపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సాయి లోకేష్ పేర్కొన్నారు. శుక్రవారం బి.కొత్తకోట పట్టణంలోని రాజా కన్వెన్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమా నికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ తరుపున హెన్.హెచ్ 42 పెద్దపాళ్యం గేట్ నుంచి బి.కొత్తకోట మీదుగా తాడిగల్ క్రాస్ వరకు రోడ్డు నిర్మించాలని కోరారు.రికార్డుల్లో ఉన్న విధంగా 120 అడుగుల రోడ్డు వెయ్యాలని,కడప నుంచి విక్టోరియా రాణి గుర్రంపై విహారయాత్ర చేసిన సమయంలో పెద్దపాళ్యం గేట్ నుంచి తాడిగల్ క్రాసును కలుపుతూ రోడ్డు వేస్తే బెంగళూరుకి వెళ్లే వారికి మరింత సులభతరం అవుతుందన్నారు. 120 రోడ్డు వెయ్యాలని రికార్డుల్లో పొందుపరిచిన విధంగా 120 హైవే రోడ్డును నిర్మించాలని చాంబర్ ఆఫ్ కామర్స్ తరుపున సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థాయి లోకేష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలనలో దేశంశరవేగంగాఅభివృద్ధిచెందుతోందన్నారు.ముఖ్యంగా జాతీయ రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యతనిస్తూ వివిధ ప్రాంతాలలోని రోడ్లను అనుసంధానం చేస్తోందన్నారు.పెద్దపాళ్యం గేటు నుండి తాడిగల్ క్రాస్ వరకు రోడ్డు నిర్మాణానికి ప్రత్యేకకృషిచేస్తాననిసాయిలోకేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయ కులు కుడుము శ్రీనివాసులు, బంగారు వెంకట రమణ, చాంబర్ఆఫ్కామర్స్సభ్యులు ఎన్.కృష్ణారెడ్డి,గోపాల్రావుజు వెలర్స్ జితేంద్ర రావు, రమేష్,సాగర్ మెడికల్స్ శ్రీనివాసులు, పసుపులేటి గోపి పాల్గొన్నారు.




# కడపకు చెందిన యువ రచయిత్రి సుధర్శిణి తత్రకల్లుకు ఘన సత్కారం

**రాజంపేట,మేజర్న్యూస్** : యువ రచయిత్రి కుమారి సుదర్శని తత్రకల్లు రచించిన "లెటర్స్ టు మై సెల్ఫ్" అనే పుస్తకం పాఠకుల మన్ననలు పొందుతోంది.కడప జిల్లాకు చెందిన సుధర్శిణి తత్రకల్లు ప్రస్తుతం రాజంపేటలోని అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో బీ.టెక్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. 2025 డిసెంబర్ 18న, అన్నమాచార్య విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డా. ఈ. సాయిబాబు తరపున, అలాగే కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. ఎం. సుబ్బారావు ఆధ్వర్యంలో, విశ్వవిద్యాలయం తరపున సుధర్శిణినిఘనంగాసత్కరించారు.కవిగా ప్రసిద్ధిగాంచిన అన్నమాచార్యుని పేరుతో ఉన్న విశ్వవిద్యాలయంలో మరో యువ కవయిత్రి ఎదుగుతూ



ఉండటం గర్వకారణమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కళాశాల తరపున సుధర్శిణి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని ఆకాంక్షించారు.యువ రచయిత్రిగా సుధర్శిణి రచించిన తొలి పుస్తకం "లెటర్స్ టు మై సెల్ఫ్" విద్యార్థుల మనస్సుల్లో మెదులుతున్న అనేక ఆలోచనలు, భావోద్వేగాలు, సందిగ్ధతలను ప్రతిబింబించేలా రచించబడింది. ఆలోచనలతో నిండిపోయి దారితెలియని విద్యార్థులకు ఈ పుస్తకం స్పష్టతను, ఆత్మవిశ్వాసాన్ని మరియు ప్రేరణను అందిస్తుందని రచయిత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పుస్తకం ప్రపంచవ్యాప్తంగా పాఠకుల నుంచి విశేషమైన ఆదరణతో పాటు మంచి స్పందనను కూడా పొందుతోంది.ప్రస్తుతంఈపుస్తకం న్యూయార్క్లోని ప్రముఖ బార్న్స్ అండ్ నోబుల్ లో, అలాగే భారతదేశంలో అమెజాన్ మరియు ఫ్లిప్కార్ట్ వేదికలద్వారాఅందుబాటులో ఉంది. అదేవిధంగా, డిసెంబర్ 19 నుండి 29 వరకు నిర్వహించబడుతున్న హైదరాబాద్ 38వ పుస్తక ప్రదర్శనలో కూడా ఈ పుస్తకం ప్రదర్శించబడుతోంది.

# రాజకీయాలకు అతీతంగా ఒంటిమిట్ట , సిద్ధవటం మండలాల ఉద్యమానికి మద్దతు

▪ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడురెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి ▪ రాజీ లేని పోరాటం.. ప్రజల సౌకర్యాల కోసం ▪ ఒంటిమిట్ట-సిద్ధవటం కడపలోనే ఉండాలి ▪ ఇది రాజకీయ అంశం కాదు.. ప్రజల జీవన సమస్య



**సిద్ధవటం, మేజర్న్యూస్** : ఒంటిమిట్ట –సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించాలన్న డిమాండ్ రాజకీయ లాభనష్టాలకు సంబంధించినది కాదని, ఇది పూర్తిగా ప్రజల జీవన సౌకర్యాలు, అవసరాలు, మనోభావాల నుంచి పుట్టిన రాజీ లేని ప్రజా పోరాటం అని తెలుగుదేశం పార్టీ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి స్పష్టం చేశారు. సిద్ధవటంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలకు సంఘీభావంగా హాజరైన ఆయన, ఉద్యమానికి నైతిక మద్దతు ప్రకటిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు.సిద్ధవటం నుంచి రాయచోటికి వెళ్లాలంటే సుమారు మూడు గంటల వరకు సమయం పడుతుండగా, సిద్ధవటం శివారు గ్రామాలు, ఒంటిమిట్ట పరిసర ప్రాంతాల నుంచి కడప నగరానికి మాత్రం తక్కువ సమయంలో చేరుకునే వీలుందని వాసు వివరించారు. ఈ భౌగోళిక వాస్తవాన్ని విస్మరించి పరిపాలనా నిర్ణయాలు తీసుకుంటే ప్రజలు, అధికారులు, విద్యార్థులు రోజూ తీవ్రమైన అసౌకర్యాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు."ఇది రాజు లేని ఉద్యమం కాదు... రాజీ లేని ప్రజల ఉద్యమం. నాకు రాజకీయాలు ముఖ్యం కాదు... ప్రజల సౌకర్యమే ముఖ్యం" అని స్పష్టం చేశారు.

చరిత్ర–భౌగోళికత కడపకే బలమైన ఆధారం : ఒకప్పుడు సిద్ధవటం జిల్లా కేంద్రంగా వెలుగొందిన చరిత్రను గుర్తు చేసిన వాసు, ఈ ప్రాంతానికి కడపతో ఉన్న పరిపాలనా, సామాజిక, ఆర్థిక అనుబంధం విడదీయరానిదని పేర్కొన్నారు. భౌగోళికంగా కూడా కడప వైపే సహజమైన అనుసంధానం ఉందన్నారు. గతంలో తీసుకున్న కొన్ని నిర్ణయాలు సరైన విధానపరమైన అధ్యయనం లేకుండానే జరిగాయని, అందువల్లే నేటి పరిస్థితి ఏర్పడిందని అభిప్రాయపడ్డారు. అయితే ప్రభుత్వానికి ప్రజలను ఇబ్బంది పెట్టే ఉద్దేశం లేదని, సమాచారం లోపం వల్లే కొన్ని అపోహలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు.

ఉపాధి కోసం కడపకే ప్రయాణం : ప్రతిరోజూ వేలాది మంది ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల నుంచి ఉపాధి, ఉద్యోగాలు, వ్యాపార అవసరాల కోసం కడప నగరానికే వెళ్తున్నారని వాసు వివరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, పెద్ద ఆసుపత్రులు, మార్కెట్లు అన్నీ కడపకేంద్రీకృతమై ఉన్న నేపథ్యంలో జిల్లాల మార్పు ప్రజలపై అదనపు భారం మోపుతుందని అన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం : విద్యార్థుల చదువుల పరంగా కూడా ఒంటిమిట్ట–సిద్ధవటం మండలాలు కడప జిల్లాలో ఉండటం అత్యవసరమని వాసు స్పష్టం చేశారు. కళాశాలలు, కోచింగ్ కేంద్రాలు, పరీక్షా కేంద్రాలు ఎక్కువగా కడపలోనే ఉన్నాయని, జిల్లాల మార్పుతో విద్యార్థులు రోజూ ఎక్కువ దూరాలు ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు. ఇది వారి విద్యా భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు.

కోదండరామస్వామి ఉత్సవాల నిర్వహణకు ఇబ్బందులు : ఒంటిమిట్ట కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు, ప్రధాన పర్వదినాల నిర్వహణలో జిల్లాల మార్పు వల్ల పరిపాలనా, భద్రతా, సమన్వయ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వాసు పేర్కొన్నారు. ఈ ఆలయం కడప జిల్లాకే గర్వకారణమని, ఆధ్యాత్మికంగా కూడా ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపునిచ్చిందని అన్నారు.

ప్రభుత్వంతో సంప్రదింపులు... స్పష్టమైన భరోసా : ఈ అంశంపై ఇప్పటికే ముఖ్యమంత్రితో మాట్లాడినట్లు వాసు వెల్లడించారు. త్వరలో మరోసారి ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రిని కలిసి సమస్యను సమగ్రంగా వివరిస్తామని తెలిపారు."ఈ రెండు మండలాలు కడప జిల్లాలోనే ఉండేలా నా శక్తివంచన లేకుండా ప్రయత్నం చేస్తాను" అని స్పష్టమైన భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి అన్ని కోణాలు పరిశీలించి ప్రజలకు అనుకూలమైన సరైన నిర్ణయం తీసుకుంటారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

22న చలో కలెక్టరేట్కు శ్రీకారం : ఈ ఉద్యమంలో భాగంగా ఈ నెల 22న చలో కలెక్టరేట్ కార్యక్రమానికి ప్రచార రథాన్ని ప్రారంభించినట్లు వాసు తెలిపారు. ప్రజలంతా ఐక్యంగా, శాంతియుతంగా, క్రమశిక్షణతో తమ నినాదాన్ని గట్టిగా వినిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఉద్యమం ప్రజలకోసమేనని, ప్రజల చేతుల మీదుగానే విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రిలే నిరాహార దీక్షలో కూర్చున్న సిద్ధవటం సర్పంచ్ నాగమణి, సిద్ధవటం జేఏసీ సభ్యులు బండారు రాజగోపాలయ్య, పాలెం నారాయణ, నలంద స్కూల్ వెంకటసుబ్బయ్య, సాయి స్కూల్, వెంకటసుబ్బయ్య, సుబ్రహ్మణ్యం, చైతన్య స్కూల్ కరస్పాండెంట్ అనిల్ కుమార్ రెడ్డి, వెంకటేశ్వర స్కూల్, సిద్ధవటం సింగల్ విండో అధ్యక్షులు దారపునేని దశరథ రామానాయుడు, శ్రీ నిత్య పూజ స్వామి దేవస్థానం చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు, సిద్ధవటం మండలం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వీరనాల రామ



చంద్ర, మాజీ ఎంపీపీ, ఆర్ నరసింహారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవహర్ భాష, మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్, నియోజవర్గ బీసీ నాయకులు కాడే చెంచయ్య నాయుడు, పెద్దపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి తూర్ర ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహారెడ్డి, మూలపల్లె, మామిడి వెంకట రమణారెడ్డి, బీసీ నాయకులు సిద్దయ్య, రమణ యాదవ్, పాలకొండ యాదవ్, బాలినేని సుబ్బరాయుడు, సామర్ల సిద్దయ్య, యువ నాయకుడు చరణ్ తేజ్, గిరియం బాల నరసింహులు,ఓబులేష్,రమణ,నలంద స్కూల్ విద్యార్థులు, శ్రీ సాయి హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు, భారతి స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు, శ్రీ వెంకటేశ్వర స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు, శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

